
చివరి మజిలీకి చింత లేదిక..



గతం

గతంలో శ్మశాన వాటికలు తుప్పలు, విషపురుగులతో జుగుప్సాకరంగా ఉండేవి. ఆత్మీయుల అంతిమ యాత్రలో పాల్గొనే బంధువులు శ్మశాన వాటికల్లో అడుగు పెట్టడానికి సాహసించేవారు కాదు. వర్షం, ఎండల నుంచి రక్షణకు షెల్టర్లు, నీరు, బాటల ఊసే లేదు.

నేడు

శ్మశానవాటికల అభివృద్ధికి అధికంగా ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ముందుగా ప్రహరీ నిర్మించి స్థలాలు కబ్జా కాకుండా రక్షణ కల్పిస్తున్నారు. ఖననం చేయడానికి వీలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. అంతిమ సంస్కారాలకు హాజరయ్యే వారి కోసం షెల్టర్లు, తాగునీరు, సిమెంట్ బాటలు ఏర్పాటు చేస్తున్నారు. ఆవరణలు చదును చేసి ఎత్తు చేస్తున్నారు.


ప్రహరీ నిర్మాణంలో నమ్మివానిపేట శ్మశానవాటిక

- శ్మశాన వాటికల్లో వసతుల కల్పన
- రక్షణగా చుట్టూ ప్రహరీ నిర్మాణం

తగరపువలస: అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శ్మశాన వాటికల్లో వసతులపై దృష్టి సారించింది. అంతిమ సంస్కారాలకు హాజరయ్యే బంధువులు ఇబ్బంది పడకుండా అవసరమయ్యే అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. దీంతో నియోజకవర్గంలో పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో దాతలు ఎవరైనా సహకరిస్తే ఏడాదికో, ఆరుమాసాలకో మమ అంటూ తుప్పలు తొలగించేవారు.

ఆ నిధులనూ కాజేసిన 'టీడీపీ'

టీడీపీ హయాంలో శ్మశానవాటికల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు కూడా నాయకులు కాజేసిన సంఘటనలు భీమిలిలో జరిగాయి. 2015లో చిట్టివలస శ్మశానవాటికకు అప్పటి ప్రభుత్వం రూ.33 లక్షలు మంజూరు చేయగా రూ.16 లక్షలతో నాసిరకం పనులు చేపట్టి, రూ.17 లక్షలు నాయకులు, కార్యకర్తలు భోంచేశారు. నిర్మాణంలో కూడా సిమెంట్‌కు బదులు, ఎర్రమట్టి వినియోగించారు. కొన్ని ప్రజాసంఘాలు కూడా టీడీపీ నాయకులతో కలిసి వాటాలు తీసుకోవడం అప్పట్లో పెద్ద సంచలనంగా మారింది.

ఆ చింత లేదిక..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శ్మశానవాటికల అభివృద్ధికి అధికంగా ప్రాధాన్యం కల్పిస్తున్నారు. అన్ని వసతులు కల్పిస్తున్నారు. ఖననం చేయడానికి వీలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. షెల్టర్లు, తాగునీరు, సిమెంట్ బాటలు ఏర్పాటు చేస్తున్నారు. వర్షాకాలంలో శ్మశానవాటికలు మునిగిపోకుండా ఆవరణలు చదును చేసి ఎత్తు చేస్తున్నారు.

శ్మశానవాటికలు.. మంజూరైన నిధులు

చిట్టివలస లండన్ మిషన్ చర్చి
రూ.15 లక్షలు

నమ్మివానిపేట
రూ.27 లక్షలు

చిల్లపేట
రూ.42 లక్షలు

సంగివలస
రూ.25 లక్షలు

చేపడుతున్న పనులు

- జీవీఎంసీ ఒకటో వార్డు చిట్టివలసలోని లండన్ మిషన్ చర్చ్ శ్మశానవాటికలో రూ.15 లక్షలతో ప్రహరీ ఎత్తు చేయడానికి, ప్రధాన గేటు, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు.
- రెండోవార్డు నమ్మివానిపేటలో రూ.27 లక్షలతో ప్రహరీ, ఇతర వసతులు కల్పిస్తున్నారు.
- రెండోవార్డు చిల్లపేటలో రూ.42 లక్షలతో ఎత్తు చేయడం, ప్రహరీ, వసతుల నిర్మాణం చేపడుతున్నారు.
- రెండోవార్డు సంగివలసలో రూ.25 లక్షలతో త్వరలో పనులు ప్రారంభించనున్నారు.


ప్రహరీ నిర్మాణంలో చిల్లపేట శ్మశానవాటిక


లండన్ మిషన్ చర్చ్‌కు మెయిన్‌గేటు ఏర్పాటు

ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు



ఇప్పటి వరకు గతంలో ఏ ప్రభుత్వాలూ శ్మశానవాటికల అభివృద్ధిని పట్టించుకోలేదు. తొలిసారిగా అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్కువ శ్మశానవాటికలకు సీఎం జగన్ ప్రభుత్వం వసతులు కల్పిస్తుంది. భయంకరంగా ఉండే శ్మశానవాటికలను నందనవనాలుగా మారుస్తోంది.

– నరగడ శివాంజనేయరెడ్డి, చిల్లపేట

మైనారిటీల శ్మశానవాటికలకూ వసతులు



మైనారిటీలను గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసేవి. తొలిసారిగా సీఎం జగన్ మమ్మల్ని కూడా తోటి మనుష్యులుగా గుర్తించి అభివృద్ధి ఫలాలు అందిస్తున్నారు. మా శ్మశానవాటికలను కూడా అభివృద్ధి చేస్తున్నారు. కృతజ్ఞతలు

– జోసెఫ్ జేమ్స్, చిట్టివలస

టీడీపీ వాళ్లు వాటాలు వేసుకుని కాజేశారు



టీడీపీ హయాంలో ఎక్కడా పెద్ద అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు. అప్పట్లో శ్మశానవాటికల కోసం కొద్దిగా నిధులు విడుదలైతే వాటిని కూడా వాటాలు వేసుకుని తినేశారు. ఇప్పుడు సచివాలయాల ద్వారా పారదర్శకంగా అభివృద్ధి జరుగుతోంది.

– పోతల శివ, కార్మికవాడ

జోన్-2లో రూ.10.21 కోట్లతో..

మధురవాడ: జీవీఎంసీ మధురవాడ జోన్-2లోని శ్మశానవాటికలకు మహర్దశ కలగనుంది. 5 నుంచి 13 వరకు గల 9 వార్డుల్లో 20 శ్మశాన వాటికలకు పూర్తి స్థాయిలో అభివృద్ధి, మరమ్మతులకు సుమారు రూ.8 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.

ప్రాంతం	నిధులు
మారికవలస గ్రామం	రూ.48 లక్షలు
మారికవలస ఆర్‌జీకే కాలనీ	రూ.48 లక్షలు
బోరవానిపాలెం	రూ.45 లక్షలు
బక్కన్నపాలెం	రూ.180 లక్షలు
సాయిరాం కాలనీ	రూ.40 లక్షలు
రిక్షా కాలనీ	రూ.45 లక్షలు
లక్ష్మీవానిపాలెం (జీసీ శ్మశాన వాటిక)	రూ.19.50 లక్షలు
వాంబేకాలనీ	రూ.95 లక్షలు
మల్లయ్యపాలెం	రూ.35 లక్షలు
నగరంపాలెం	రూ.36 లక్షలు
చంద్రంపాలెం	రూ.85 లక్షలు
పాత మధురవాడ	రూ.19 లక్షలు
తాటిచెట్లపాలెం (హిందు శ్మశాన వాటిక)	రూ.45 లక్షలు
ఎండాడ 80 అడుగుల రోడ్డు పక్కన	రూ.80 లక్షలు
పిలకవానిపాలెం	రూ.80 లక్షలు
జోడుగుళ్లపాలెం	రూ. 60 లక్షలు
వివేకానందనగర్	రూ.17.50 లక్షలు
డ్రైవర్స్ కాలనీ	రూ.18.50 లక్షలు
క్రిస్టియన్ శ్మశాన వాటిక	రూ.15.50 లక్షలు
సంతపాలెం (అపోలో హాస్పిటల్ వెనుక)	రూ.44.50 లక్షలు
పైనాపిల్ కాలనీ	రూ.16 లక్షలు


ప్రహరీ నిర్మించిన చిట్టివలస లండన్ మిషన్ చర్చ్ శ్మశానవాటిక

క్లుప్తంగా

శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ


పట్టువస్త్రాలు తీసుకుని వస్తున్న అర్చకులు

కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వారాంతపు పూజలు వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించేందుకు శేషవస్త్రాన్ని, అభిషేక సామాగ్రిని ప్రదక్షిణగా మంగళవాయిద్యాల నడుమ తీసుకువెళ్లారు. అభిషేకాల అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

కొమ్మాది : కరెంట్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బీచ్ రోడ్డులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీవీఎంసీ 4వ వార్డు మంగమారిపేటలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటికి సీలింగ్ పనులు నిర్వహిస్తున్న మనేష్‌బాబు అనే వ్యక్తికి సమీపంలో ఉన్న ఓ విద్యుత్ వైరు తగలడంతో షాక్‌కు గురయ్యాడు. ఈ క్రమంలో స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈయన స్వస్థలం మాడుగుల. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తీరప్రాంతంలో బెంచీల ఏర్పాటు


ఏర్పాటు చేసిన బెంచీలు

కొమ్మాది: భీమిలి బీచ్‌రోడ్డు మంగమారిపేట నుంచి రామాద్రి బీచ్ వరకు ఉన్న తీర ప్రాంతంలో పర్యాటకుల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేశారు. గతంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ ఈ ప్రాంతంలో పర్యటించిన సమయంలో బెంచీలు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు కోరారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం పది బెంచీలు ఏర్పాటు చేశారు.

అయ్యప్ప సేవా పీఠంలో ప్రత్యేక పూజలు


అయ్యప్పకు పూజలు చేస్తున్న శబరిమలై నంబూద్రి

తగరపువలస : భీమిలి మండలం లక్ష్మీపురం శ్రీఅయ్యప్పస్వామి సేవాపీఠంలో శుక్రవారం శబరిమలై మేల్‌శాంతి రెజ్‌కుమార్ నంబూద్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠంలో మహా నారాయణసేవ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఠం తరఫున ఆయనను ఘనంగా సత్కరించారు. పీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, సర్పంచ్ గాడు వెంకట నారాయణ, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, నీలాపు సూర్యనారాయణ, కంటుభుక్త వెంకటన్న, కరుభుక్త అప్పలనారాయణ పాల్గొన్నారు.

భారత సంకల్ప యాత్రపై అవగాహన

తగరపువలస : వికసిత భారత సంకల్పయాత్ర అవగాహన కార్యక్రమం శుక్రవారం ఆదర్శనగర్‌లో జరిగింది. భీమిలి జెడ్సీ బి.రాము మాట్లాడుతూ ఇతర దేశాలతో పోటీ పడుతున్న టెక్నాలజీ, స్వచ్ఛభారత్ ద్వారా జరుగుతున్న పురోగతి గురించి వివరించి దేశాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్లా కరుణాకరరెడ్డి, జీరు వెంకటరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, కంచుబోయిన వెంకటరావు, ఊడికల శ్రీరామమూర్తి, చేట్ల నరసింగరావు, ఎస్.వంశీరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, నరగడ బుజ్జి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన


మద్దిలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

పద్మనాభం : రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మద్ది జంక్షన్, కల్లాలు, తునిపాలెం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేస్తేనే సచివాలయ వ్యవస్థ ఉంటుందన్నారు. మద్ది సచివాలయ పరిధిలో రూ.28 కోట్ల మేర అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. రేవిడిలో రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్‌సీపీ రీజినల్ యూత్ అధ్యక్షుడు ముత్తంశెట్టి శివనందీష్, మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, డీఎల్‌డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దాట్ల పెద్దబాబు, మద్ది సర్పంచ్ బుగత సన్యాసమ్మ, రేవిడి ఎంపీటీసీ సభ్యుడు సీర సూరప్పడు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

భీమునిపట్నం: ప్రాణాంతకమైన ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి గంట స్తంభం సెంటర్ వద్ద మానవహారం చేపట్టారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఎయిడ్స్‌కు ప్రత్యేక విభాగం ఉందని అందులో రోగులకు అవగాహన కల్పించి మందులు ఇస్తారని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలోను ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీవోలు వేణుగోపాల్, ప్రసాదరావు, డిగ్రీ కళాశాల పీవోలు డాక్టర్ ప్రవీణ్, అప్పలనాయుడు పాల్గొన్నారు.


గంట స్తంభం సెంటర్ వద్ద వైద్యులు, విద్యార్థుల మానవహారం

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ..

తగరపువలస : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా శుక్రవారం ఈ వ్యాధిపై భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మద్దిలో జరిగిన ర్యాలీలో ఆరోగ్యసిబ్బంది పుష్పలత, అనూరాధ, బంగారమ్మ, వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, గౌరి, జ్యోతి పాల్గొన్నారు. అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల, చెరకుపల్లి అవంతి విద్యార్థులు అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

మిందివానిపాలెంలో..

ఆనందపురం : మండలంలోని మిందివానిపాలెంలో ఉన్న విశ్వనాథా ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ జీవో టి.సమన్వయి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

మధురవాడ : జీవీఎంసీ తాగునీటి సరఫరాకు ప్రధాన వనరు అయిన బోని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద పైపులైన్ పగిలిపోయినందున మరమ్మతులు చేపడుతున్న 5,6,7,8 వార్డుల్లోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా శనివారం నిలిచి పోతుందని అంతా సహకరించాలని ఏఈ సురేష్ కోరారు. ఇందులో భాగంగా 5వ వార్డులోని బోయిపాలెం హౌసింగ్ కాలనీ, పరదేశిపాలెం, మారికవలస ఆర్‌జీకే కాలనీ, వైఎస్సార్‌కాలనీ, బొట్టవానిపాలెం, గణేష్‌నగర్, అయ్యప్పనగర్, కొత్తపాలెం తదితర ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోతుంది. 6వ వార్డులోని బక్కన్నపాలెం, రేవళ్లపాలెం, కే1, కే2, జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీలు, పీఎం పాలెం హౌసింగ్ కాలనీలో ఎల్ఐజీ, 7వ వార్డులోని స్వతంత్రనగర్, చంద్రంపాలెం, మిథిలాపురి వుడా కాలనీ, ఎన్‌జీజీవోస్ కాలనీ, దుర్గానగర్, వాంబేకాలనీ, ఆర్‌టీసీ కాలనీ, మానం ఆంజనేయులు నగర్, కృష్ణానగర్, ఆదిత్యనగర్, పోర్టు కాలనీ, నగరంపాలెం, మల్లయ్యపాలెంతో పాటు 8వ వార్డులోని షిప్‌యార్డు లే అవుట్, సప్తగిరి కాలనీ, చాణిక్యపురి లే అవుట్ ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోతుందని సురేష్ తెలిపారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

ఆనందపురం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ శాంతిప్రభ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పీహెచ్‌సీ పరిధిలో ఈ ఏడాది నమోదైన మలేరియా, డెంగ్యూ కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ సోకినట్టు తెలిసిన వెంటనే ఆ పరిసర ప్రాంతాల్లో యాంటీ లార్వా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని లొడగలవానిపాలెంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. ఆమె వెంట వైద్యాధికారి గంగునాయుడు, సామాజిక ఆరోగ్యాధికారి పి.సాంబమూర్తి తదితరులున్నారు.


నీరు నిల్వ చేసిన డ్రమ్మును పరిశీలిస్తున్న జోనల్ మలేరియా అధికారి శాంతిప్రభ

గ్రామీణ వైద్యులను ప్రోత్సహించాలి

ఆనందపురం : గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో ప్రాథమిక వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి వారిని ప్రోత్సహించాలని సంఘం ప్రతినిధి ఎస్.ఎల్.రావు కోరారు. ఆనందపురం పంచాయతీలోని బుడగ జంగాల కాలనీలో శుక్రవారం గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎల్‌రావు మాట్లాడుతూ అతి తక్కువ రుసుముతో తక్షణ వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం వినియోగించుకుంటే వైద్య సేవలు మెరుగవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జంగం జోషి, గౌరవాధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, జోనల్ కార్యదర్శి ఎస్.సుగణేశ్వరి పాల్గొన్నారు.

అందరం డ్రైడే పాటిద్దాం

కొమ్మాది: ప్రతీ ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని శానిటరీ సిబ్బంది ప్రజలను కోరారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలో శుక్రవారం వారు అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహించారు. ఇంట్లో, చుట్టుపక్కల నీరు నిల్వ ఉంచవద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు మేలు

వాడవాడలా 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..'


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం : రాజకీయ వైరుధ్యాలను పక్కన పెట్టి రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని శొంఠ్యాంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేకపోయినా అన్ని హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. శొంఠ్యాం పంచాయతీలో ఇంత వరకు రూ.34.34 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పరిచామన్నారు. ఈ సందర్భంగా రూ.14 లక్షలతో నిర్మించనున్న తారురోడ్డు, రూ.10 లక్షలతో నిర్మించనున్న సామాజిక వేదిక నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పార్టీ జెండాను, సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు లెంక రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు పల్లా దుర్గ, నాయకులు కోరాడ వెంకట రమణారావు, కోళ్ల అప్పలస్వామి, గొంతిన సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది కె–3 కాలనీలో..

కొమ్మాది : జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది కె–3 కాలనీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి పాల్గొన్నారు. ముందుగా వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంకతో కలిసి పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, గాదె రోశిరెడ్డి, వివిధ విభాగాల అధ్యక్షులు సియాద్రి కనకరాజు, పోతిన మూర్తిబాబు, పోతిన సూరిబాబు, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, పిల్లా రమణ, అవతార్‌సింగ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

గొల్లలపాలెంలో..

భీమునిపట్నం: గొల్లలపాలెం వద్ద శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు కోంద్రు రామసూరప్పడు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. 3వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, నాయకులు వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, వాసుపల్లి ఎల్లాజీరావు, ఎర్నింటి అచ్చిబాబు, ఆర్.ప్రభాకర్‌నాయుడు, మైలిపల్లి లక్షణరావు, ప్రగడ చంటి, అనపర్తి సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

స్వర్ణభారతినగర్‌లో..

కొమ్మాది : శుక్రవారం రుషికొండ పరిధిలో గల స్వర్ణభారతి నగర్‌లో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. చెన్నాదాస్, ఉప్పులూరి గోపి, నొడగల రాంబాబు, గద్దిపిల్లి దానయ్య, గుంట బాలకృష్ణ పాల్గొన్నారు.

పలు వార్డుల్లో..

మధురవాడ : జీవీఎంసీ 5, 7 వార్డుల్లో పలు చోట్ల ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు ఫ్లెక్సీ, పతాకావిష్కరణ శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

–జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ వాంబే కాలనీ సచివాలయాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. సంక్షేమ ఫ్లెక్సీని జిల్లా నాయకుడు పిళ్లా సూరిబాబు తదితరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రజని, కన్వీనర్లు రామిరెడ్డి, ఎల్లాజీ పాల్గొన్నారు.

–జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్ రోడ్డులోని ముత్యాలమ్మ కాలనీలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు పతాకావిష్కరణ చేయగా, సంక్షేమ ఫ్లెక్సీని రైల్వే బోర్డు సభ్యుడు ఎస్.బాబ్జి తదితరులు ఆవిష్కరించారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి


సమావేశంలో పాల్గొన్న అధికారులు, బాలల హక్కుల కమిషన్ సభ్యులు

భీమునిపట్నం : సమాజంలో ఇంకా కొన్ని చోట్ల బాల్య వివాహాల దురాచారం కొనసాగుతోందని దాన్ని నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. శుక్రవారం ఆర్‌డీవో ఎస్.భాస్కరరెడ్డి అధ్యక్షతన స్త్రీ–శిశు సంక్షేమశాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీసు, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరి, జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు రాధ, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎస్ఐ హరీష్, బాలల సంరక్షణ అధికారి లక్ష్మి, విద్యా శాఖ అధికారులు శివరాణి, రవీంద్ర, సీడీపీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు



పీఎం పాలెం : స్థానిక ఆఖరు బస్టాపు నుంచి బక్కన్నపాలేనికి వెళ్లే రోడ్డులో గల అంజనాద్రిపై వెలసిన శ్రీ శృంగేరీ పీఠం శ్రీ ఉమాసిద్ధేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాస కృష్ణ చతుర్థిని పురస్కరించుకుని శుక్రవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మఠం గౌరవ ధర్మాధికారి జగర్లపూడి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అభిషేకానంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

వరిలో పంట కోత ప్రయోగం నిర్వహణ

తగరపువలస : భీమిలి మండలం శింగనబంధ రైతు భరోసా కేంద్రం పరిధిలోని నారాయణరాజుపేట పంచాయతీలో వ్యవసాయాధికారులు శుక్రవారం వరిలో పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఎంటీయూ–1121 వరి రకంలో సాధారణ దిగుబడి తెలుసుకునేందుకు ఈ ప్రయోగం నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. అలాగే రానున్న నాలుగు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కోత పూర్తయిన పంటలను రైతులు కుప్పలుగా భద్రపరచుకోవాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.విజయప్రసాద్, ఏవో శివకోమలి, ఆర్బీకే సిబ్బంది హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.